కథానిక:

చెదరిన చీకటి

శ్రీ ఆర్. యం. చిదంబరం

ఎండముండి పోతోంది. పడిగాపులు పహించలేక తిలుపులు విడాయిం చుకుని ఇల్లిల్లూ జే అంతా ఉడికి బాధ పడుతున్నారు. రిటైర్డు జడ్జి రంగనా థంగారి ఇంటిముందు మట్టిలో ఆడు కుంటున్న బాబుకు మాత్రం ఆ ఎండ పెన్నెలలా కనిపించింది. బహుశా ఆ అటలోని పరవశత్వం అతన్ని ఈ తీక్ష్ణకిరణాల బాధను మరపింప జేసిం దేమో! ఏమైనా బాబు ఎండను లెక్క చేయటంలేదు. చిన్నపుల్ల ముక్క పుచ్చుకుని నేలమీద అక్కడక్కడ గోతులు తవ్వాడు. వాట్లలో చిన్న చిన్న చీపురు పుల్లలు నిలబెట్టాడు, మళ్ళీ ఏం తోచిందో! అవన్నీ పడ గొట్టి గోతులన్నీ కప్పేసి ఒక చోట మట్టిని కుప్పగా పోగుచేసి ఆ కుప్ప చుట్టూ చీపురు పుల్లల్ని నిలబెట్టాడు. ఈ విధంగా తన చిన్న బుర్రపాయిం తో రకరకాల వింత ఆటలు సృజించు కుని ఆడుకుని ఆనందిస్తున్నాడు.

ఆటలో తన్మయత్వం పొందిన బాబుకు తన పక్కన ఎవరో వ్యక్తి నిల బడి ఉన్నాడన్న సంగతి అతను వచ్చి నిలబడ్డ కొంతసేపటికి కాని తెలిసి లాలేదు. బాబు ఓ అరనిమిషం అతన్ని దీక్షగా చూశాడు.

ఆ వ్యక్తి చిన్న పుష్కాల్లకు భయా నకంగానే ఉన్నాడు. బాగా పెరిగిన మీసం-గడ్డం-బాగా మాసిపోయిన బట్టలు. సంస్కారం లేనిజుట్టు సవ్యా కులు పెంచే జడల్లాగుంది. చేతిలో చిన్నసంచీ. ఆ సంచీ రంగుకు నేల బొగ్గు రంగుకు భేదం కనిపించదు. నిద్రలేక కళ్ళు మరి ఏ కారణం చేతనో ఎర్రబడ్డ కళ్ళు.

బాబుకు చాలా భయం వేసింది.

'అమ్మా' అని కెవ్వున కేక వేసి లోపలికి పరుగెత్తాడు.

లోపల కాపీగా అప్పడాలు వత్తు కుంటున్న కామమ్మకు బాబు ఆర్తనాదం వినిపించింది. ఆమె కూడలిపోయి అప్ప డాల కర్ర అక్కడే పారేసి వీధిలోకి పరుగెత్తుకొని వచ్చేలోగా బాబుభయం తో లోపలికి వచ్చేశాడు.

అయోమయంగా బాబు వెత్తుకుని కామమ్మ ఏమిట్రా!...బాయనా!... ఏమయిందిరో! ఏమయిందిరో! అని కంగారు పడుతూ ప్రశ్నించింది.

'అమ్మా...మరి... బూచోడే... నన్ను...ఊ...ఎత్తుకు...పోదానికి... ఊ...వచ్చాడే' అన్నాడు.

ఆ మాట అనటానికి ఒక్కనిముసం తీసుకున్నాడు.

కామమ్మకు గుండె గతుక్కుమంది. పిల్లాళ్ళను ఎత్తుకుపోయేవాళ్ళు మళ్ళీ వచ్చారనుకుంది.

'అమ్మా'...ఎంత భయమయింది. 'మా నోళ్ళు తిరిగాయి.

కథానిక:

చెదరిన చీకటి

శ్రీ ఆర్. యం. చిదంబరం

బాయనకు గండం తప్పింది' అంటూ వీధిలోకి వచ్చింది.

ఆ వ్యక్తి ఇంకా అక్కడే నిలబ డున్నాడు ఆశ్చర్యకరంగా. బా ధా పూరితంగా ఇంట్లోకి చూస్తున్నాడు.

అతని ఆకారం చూచేవరికి కామ మ్మకు బాబు చెప్పినమాటలు యదార్థ మనిపించాయి. ఆ చేతిలో ఉన్న సంచీలో ఏ మత్తుమందో ఉంటుందను కుంది. కేకలేసి పలుకుర్లీ పిలుద్దా మనుకుంది కాని ఎందుకో ఘటుక్కున ఆగి అతన్ని అయిదునిముషాలు పరీ క్షగా చూచింది....

'అరే!...నువ్వా శ్రీపతీ! గుర్తు పట్టలేకపోయాను. అక్కడే నిలబడ్డా వేం? రా లోపలికి' అని పిలిచింది. బాబు వంక తిరిగి 'బాబూ! మీ నాన్న!' అంది.

బాబు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి అతనివేపే చూశాడు. ఛీ... బూచాడులా గున్నాడు...ఇతనా తన నాన్న! అమ్మ అలా పిలవమం టోంది! మరి తను రోజూ మరొక వ్యక్తిని 'నాన్నా!' అని పిలుస్తూనే! ఈ గందరగోళమంతా ఆ చిన్ని బుర్రకు అర్థంకాలేదు.

శ్రీపతి అరుగెక్కాడు. బాబు ఆద రంతో తనదగ్గరకు వస్తాడని. ఈ మాటు చేతులమధ్య బాబును ఆలింగనం చేసుకుని ఆనందిద్దామని. అతను ఆశిం చకపోలేదు...కాని అటువంటిదేమీ జరుగలేదు. కామమ్మ వెనకాల నిల బడ్డాడు బాబు, శ్రీపతికూడా అతన్ని రమ్మని పిలవలేదు.

కామమ్మ లోపలికెళ్ళి నీళ్ళు తీసుకొచ్చి 'కాళ్ళు కడుక్కో' అంది. శ్రీపతి కాళ్ళు కడుక్కుని ఓ క్షణం అరుగు మీద కూర్చుని విశ్రాంతి తీసుకున్నాడు. కామమ్మ అతన్ని ఇంకేమీ ప్రశ్నించలేదు. లోపలికెళ్ళి తనపనిలోని మునిగి పో లైపోయింది. శ్రీపతి లేచి మాతిదగ్గఉప న్నాపానికి వెళ్లాడు. కిటుకూ బాబు కేసి ఓ సారి చూశాడు. బాబు ముఖం లోని భావ పరంపరలనుబట్టి అతను తనను చూసి భయపడటమే కాకుండా అసహ్యించు కుంటున్నాడని కూడా గ్రహించాడు. శ్రీపతి కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి.

మాతిదగ్గఉ న్నానంముగించి సంచీ లోంచి ఓ పాత ముతకపంచితీసి కట్టు కున్నాడు. అదికూడా తెల్లదికాదు. మాసిపోయినదే - అయినా ఇంతవరకు కట్టుకున్న దానికంటె వయం. శ్రీపతికి తన దారిద్ర్యం జ్ఞప్తికి రావ టంతో నే తన పేరుకూడా జ్ఞప్తికి వచ్చి నవ్వు వస్తుంది. తనపేరులో దేవుడు శ్రీకారాన్ని ప్రసాదించి దానితో నే తృప్తిపడమన్నాడు.

'ఆయన పనుండి ఎక్కడికో వెళ్లా డు...వచ్చాక ఇద్దరూ కలిసి భోం చేయవచ్చు' అంది కామమ్మ. బాబు శ్రీపతిని ఇంకా వెదురుగా చూస్తూనే ఉన్నాడు.

శ్రీపతి అరుగుమీద కూర్చున్నాడు. కామమ్మకు తనంటే నిర్లక్ష్యంగా ఉండటం ఇది మొదటిసారి కాదు. తనను ఆమె ఒక పనిచేయమనవుడి క్రింద చూడనే చూడదు.

అప్పుడే వచ్చిన రంగనాథంగారు అరుగుమీద కూర్చున్న కొత్తవ్యక్తిని గుర్తించలేక తికమకలుపడి ఎట్టకేలకు గుర్తించి 'ఏమోయ్! ఎప్పుడు రావ టం? క్షేమమేనా?' అనడిగారు.

'ఆ...మధ్యాహ్నం కోచీలో వచ్చా ను' అనిమాత్రం సమాధానమిచ్చాడు. భర్తకుశబ్దానిని కామమ్మ బయటికి వచ్చింది.

'భోంచేశావా?' అనడిగారు రంగ నాథంగారు. శ్రీపతి సమాధానం ఇచ్చే లోగా 'ఇంకాలేదు. మీ కోసమే చూస్తున్నా. ఇద్దరూ భోజనానికి లేవండి' అనేసి కామమ్మ అన్నీ అమర్చటానికి లోపలికి వెళ్ళింది. భోజనాలైపోయాయి.

ఇంతసేపటివరకు రంగనాథంగారు శ్రీపతిని ప్రశ్నలడగటం కాని శ్రీపతి తనకుతాను ఏదైనా చెప్పటం కాని జరగలేదు.

'బాబూ! ఇదివరో తెలుసా?' అనడిగారు రంగనాథం.

నవ్వుతూ బాబు తెలిదన్నట్టు తలూ పాడు.

'మీ నాన్న' అన్నారాయన.

బాబు కూర్చొడలేదు.

'అనుభవజ్ఞులు పెద్దలు అయిన మీరే నన్ను గుర్తుపట్టలేక తికమకలు పడితే అపసివాడి కెలా పొధ్యమౌతుంది?' అని నిట్టూర్చాడు శ్రీపతి.

ఇద్దరూ హాల్లో కూర్చున్నారు.

రంగనాథంగారు స్వయంగా తమల పాకు చిలకలు చుట్టి వేసుకుంటూ 'నువ్వూ వేసుకుంటావా?' అని ఆకుల పళ్ళెం చూపించారు.

శ్రీపతికి నవ్వువచ్చింది!

తినకోసుకు కొంబూలం? ఈ వెధవ బ్రతుకుకు తోడు అదొకటా!

వద్దని తలూపాడు.

శ్రీపతి తనపంచి తీశాడు. బాబు ఆతను చేస్తున్న ప్రతిపనిని గమనిస్తూ నే వున్నాడు. అందులోంచి రెండు మామిడి పళ్ళు-బాబుకోసమని కష్టపడి ఆప్యాయంగా కొనుక్కొచ్చినపళ్ళు తీసి 'బాబూ! ఇంద!' అని అందివ్వ బోయాడు.

బాబు ముఖం చిట్లించుకుని 'ఛీ... అవ్వేంపళు, నువ్వే తిను' అన్నాడు.

నిజానికి ఆ పళ్లు అంత బాగాలేవు. కాని అంతకంటె మంచిపళ్లు కొనుక్కు రాటానికి తనకు తాహతు లేదే! శ్రీపతికి వజ్రమాతం తగిలినట్లయింది. బుజ్జ సేలకేసి కొట్టుకోవా లనిపించింది. తను ఎంతో ప్రేమతో కొనితెచ్చిన పళ్లను బాబు తిరస్కరించాడు.

'ఛీ...అవ్వేంపళ్లు' అన్న మాటలు చెవిలో గింగురుమన్నై. పోనీ అత నంటే అన్నాడు. రంగనాథంగారైనా 'తిప్పు నాయనా నాన్న ఇస్తుంటే తీసుకోవాలి' అని కాని 'బాబూ! నాన్న దగ్గరికి పో' అని కాని మాట వరుసకన్నా అన్నాడా? అదీలేదు. తనను పరిస్థితులు ఒకప్రక్క తూలా లతో పాడిచి హింసిస్తుంటే వీళ్లు కూడా మనసునుక్షోభింపచేస్తున్నారు.

'ఒక్క ఇండియా యేనాతిరిగావు? లేక ప్రపంచమంతా టూరుకొట్టి వచ్చావా?' అని రంగనాథంగారు నవ్వుతూ ప్రశ్నించేసరికి శ్రీపతికి కొర డాతో పెరుమాద 'ఫెళ్లున' కొట్టినట్ట యింది. ఎంత అవమానం! ఎంత హేళన! ఈ ఇంట్లో తనకు చీమ కున్నంత గౌరవం కూడా లేదు.

'ఐస్ ఫ్రూట్! పాలైస్ క్రీమ్!'

ఎండలో ప్లాస్కు మోసుకుంటూ, చెమటలు కక్కుకుంటూ, నోరెండి పోయేలా అరుస్తున్నాడు కుర్రాడు.

'అమ్మా! అయి సుపూ శే' అన్నాడు బాబు.

అమ్మ కూట్లాడలేదు. రంగనాథం గారు కుర్చీలో చేరబడి పేపరు అందు కున్నారు. బాబు మళ్ళీ అదేమా టన్నాడు.

'తిప్పు...అని తినకూడదు. పేడి చేస్తాయి...అతరువాత జొరు మొస్తుంది. ఊరుకో' అని గదమాయించింది కామమ్మ.

బాబు తన పట్టుదల విడువక మారాం చేయ నారంభించాడు.

శ్రీపతి జేబులు తడుముకున్నాడు. గుండె గతుక్కుమంది. పంచీలోని పామానంతా నేలమీద నుమ్మరించి దేనికోసమో వెదకసాగాడు. అతని గాభరాను గమనించిన రంగనాథంగారు పేపరు పదవటం ఆపుచేసి 'ఏమిటి వెదుకుతున్నావు?' అనడిగారు.

'కొన్ని కాగితాలు పొట్లంకట్టి ఉంచాను. జేబులో నే వేసుకున్నట్టు జ్ఞాపకం. ఎక్కడన్నా జారిపడ్డాయేమో పడిపోయుంటుంది' అన్నాడు శ్రీపతి.

'ఇప్పుడు నా నీ అవసరమేం వొచ్చింది?'

'బాబుకు ఐస్ ఫ్రూట్ కొనిద్దామని' అన్నాడు. అలా గన్నందుకు నాలి క్కరచుకున్నాడు.

ఈ మాటలనిన్న కామమ్మ కొర కొర్కున చూచింది. తాను బాబును పరిగా చూడటం లేదన్నట్టు శ్రీపతికి అభిప్రాయం కలిగిందని ఆమె అనుకుంది. చరచరా వెళ్ళి చిన్న పెట్లోంచి అణా కాసు తీసుకు వచ్చి బాబుకిచ్చింది. 'పో యి కొను కో' అంది శ్రీపతి వంక విజయగ ర్వంతో చూసింది.

శ్రీపతికి అయింట్లో ప్రవేశించిన తర్వాత రెండో సారి బుర్ర వేలసేసి కొట్టుకోవాలనిపించింది.

బాబు ఆనందంతో గెంతుతూ వీధి లోకి పరుగుతీశాడు. ఓ నిముషంలో తెల్లటి ఐస్ క్రీమ్ చేతబట్టుకుని బుర్ర లూపుకొచ్చాడు.

రంగనాథంగారు ఎందుకో శ్రీపతిని చూసి నవ్వుకుని 'కళ్లు ఎర్రగా వు న్నాయ్. నిద్రలేకట్టుంది పోడమీదికి పోయి పడుకో' అని శ్రీపతికి ఆజ్ఞాపిం చాడు. శ్రీపతి తన చిన్న సంచీ అం దుకుని 'బాబూ! నాకేమీ పొరి రావూ' అని దీనంగా అడిగాడు. బాబు అతన్ని చూడనట్లు అతని మాటలు వినపట్ట నట్లే నన్న మ్మ దగ్గర కూర్చున్నాడు.

శ్రీపతి చేసేది లేక నేడు మీ దకు పోయి అక్కడున్న నా వస మీ ద విశ్ర మించాడు.

అతనికెదురుగా కళ్ళకూ గోడమీద నుండి ఫోటో కనిపించింది. తన తం డిలోంచి ఓ చిన్న ఫొటో తీశాడు. గోడమీదున్న ఫొటోకు ఇది సరి అ. శ్రీపతి నిరంతరం అఫొటోను తన దగ్గ రుంచుకుని రోజూ కొన్నారి అఫొటోను చూసి ఏడుస్తుంటాడు.

నిద్రపోదామనుకున్నాడు కాని కళ్లు మూసిపడలేదు. అతని మనస్సు కొన్ని వర్షరాల క్రితపు సంఘటనలకు దారి తీసింది.

అందరు పామాన్య యువకులలాగానే శ్రీపతి కూడా ఎన్నో గాలి మేడ లు కట్టాడు. వాటికి పునాది లేదని పోను పోను కాని అతనికి తెలియలేదు. ఏరి కోరి సుందరిని చేసుకున్నాడు. లాంఛ నాలతో కళాపుకొని శ్రీపతికి మొత్తం రెండు వేల దాకా పుట్టింది. అప్పు టికి రంగనాథంగారు కూడా పామాన్య గృహస్థులే. కనుక వేసుంకటి పెళ్లి కుందరి 'అదేపోతుంది' అని వారిం చింది. తనకొడుకు పైచదువులకు తన కు తెలియకుండా పంచిపెట్టి వేసిన 'కారా'శేషన్' పరిగ కామన్లో ముత్యాలూ పగడాలు కొనడంచేసిన ఎలిజబెత్తు.

పొరపాట్యంగా జరిపించారు.

పెళ్ళయిన కొత్తలో శ్రీపతి అమర భాగ్యమనుభవించాడు. సుందరి శ్రీకంఠి చూపుకు హృదయ సముద్రంలో అమా వ్యమైన మధుర భావతరంగాలు అకస మంతా రెత్తులేచేవి. ఆ రోజులు మధు రాతి మధురంగా ముందు ఉజ్జ్వలమైన వెలుగుతో గడచిపోయాయి.

చీకటులు క్రమ్ముకు వేళాలం కూడా వచ్చింది. అప్పుడే కారు మే ఘాలు అలముకున్నాయికూడా. తిం టూకూర్చుంటే కొండలైనా తరుగుతా యి. రెండేళ్లు వరుసగా వర్షాలకి వర్షాలు కురువక పంటలు నాశనమ య్యాయి. శ్రీపతికి ఆదెబ్బ బాగా తగిలింది. పుండుమీద కారం చల్లినట్టుగా ఆసం తృప్తిరగమే తండ్రి కూడా పోయాడు.

'నా అన్నవాళ్ళెవరూ లేకపో యారతనికి ఒక్కసుందరి తప్ప.

శ్రీపతి ఉద్యోగానికోసం ఇటు యలదిరాడు. ఎన్నో గుమ్మాలు ఎక్కి దిగాడు చివరికి టైపిస్టు ఉద్యోగం దొరికింది. అదే పదివేలనుకుని వెంటనే జాయిన్ అయ్యాడు. ఆనాటినుండి అతనిజీవితంలో వింతమార్పులు వచ్చాయి. అతను జీవితసౌధంలో ఒక మెట్టుదిగాడు. ఆడంబరత్వాన్ని తగ్గిం చుకున్నాడు.

లేకలేక జన్మించిన వాడు బాబు. బాబు శ్రీపతి హృదయాకాశ కిరణం. అతన్ని ప్రాణంకంటె అధికంగా ప్రేమించాడు పెంచాడు.

తనకుటుంబంలోసంయుక్తకర్తవ్యంలో సమాజంగా ఉంటే ఉత్సాహంతో పని చేస్తున్నాడు. కాని రానురాను టైపిస్టు ఉద్యోగం ఎంత అధ్వాన్న మైనదో అతనికి తెలిసింది. ఒక్కొక్క వాడు అనేపనిగా టైపు కొటటంవలన చేతులు కొంకర్లుపోయేవి. ఒక్కొక్క వాడు పేర్లువాటి పోయేవి. టైపుమీ న్న్ని వేలసేసి కొట్టి మక్కలు మక్కలు చేయా అని పించేది. కాని 'బాబుకోసం, సుందరికోసం' తనాన మనించి కర్తవ్యాన్ని నెరవేర్చుకుని పోయాడు.

ఒకవాడు ఆఫీసులో షీట్లు టైపు చేస్తున్నాడు. 'బాబూ! తూకాగితం కాస్త కొట్టిపెడతారా? అనడిగా డొక పల్లెటూరి మనిషి. బహుశా అను నిషి, అక్కడ టైపుమీదను ఉండటం వలన అది టైపు ఆఫీసనుకుంటూ డను కున్నాడు శ్రీపతి.

కాని ఆఫీసుమీదుగా తనవ్యంత ఆలోచనలోనం అందరికీ టైపుచేసి ఇస్తే ఎలాగ?

ఆఫీసు తీసుకుంటారా?

'పిల్లేదు...ఇది టైపాఫీసు కాదు అన్నమాటలు నాలిక చివరకువచ్చి ఆగిపోయాయి.

'నాన్నా! పాయంత్రం వచ్చే టప్పుడు మిఠాయి కొనుక్కు రావు!' అన్న బాబుమాటలు చెవుల్లో మారు మ్రోగాయి.

బేలుల చూసుకున్నాడు. చిల్లి గవ్వకూడా లేదు. పెలాఖరుకోటాలు. జడుస్తూ నే కాగితం అందుకున్నా డు. గబగబ టైపు చేసి ఇచ్చి పాపలా పుచ్చుకున్నాడు.

కాని అనుకున్నంత అయింది ఆఫీ సీలు చూడనే చూశారు. అనుమానిం చి పిలిచి చేతిలో కాగితం పుచ్చుకుని చూశారు. అంతా అడిగి తెలుసుకు న్నాడు.

లేకలేక జన్మించిన వాడు బాబు. బాబు శ్రీపతి హృదయాకాశ కిరణం. అతన్ని ప్రాణంకంటె అధికంగా ప్రేమించాడు పెంచాడు.

తనకుటుంబంలోసంయుక్తకర్తవ్యంలో సమాజంగా ఉంటే ఉత్సాహంతో పని చేస్తున్నాడు. కాని రానురాను టైపిస్టు ఉద్యోగం ఎంత అధ్వాన్న మైనదో అతనికి తెలిసింది. ఒక్కొక్క వాడు అనేపనిగా టైపు కొటటంవలన చేతులు కొంకర్లుపోయేవి. ఒక్కొక్క వాడు పేర్లువాటి పోయేవి. టైపుమీ న్న్ని వేలసేసి కొట్టి మక్కలు మక్కలు చేయా అని పించేది. కాని 'బాబుకోసం, సుందరికోసం' తనాన మనించి కర్తవ్యాన్ని నెరవేర్చుకుని పోయాడు.

ఒకవాడు ఆఫీసులో షీట్లు టైపు చేస్తున్నాడు. 'బాబూ! తూకాగితం కాస్త కొట్టిపెడతారా? అనడిగా డొక పల్లెటూరి మనిషి. బహుశా అను నిషి, అక్కడ టైపుమీదను ఉండటం వలన అది టైపు ఆఫీసనుకుంటూ డను కున్నాడు శ్రీపతి.

కాని ఆఫీసుమీదుగా తనవ్యంత ఆలోచనలోనం అందరికీ టైపుచేసి ఇస్తే ఎలాగ?

ఆఫీసు తీసుకుంటారా?

'పిల్లేదు...ఇది టైపాఫీసు కాదు అన్నమాటలు నాలిక చివరకువచ్చి ఆగిపోయాయి.

'నాన్నా! పాయంత్రం వచ్చే టప్పుడు మిఠాయి కొనుక్కు రావు!' అన్న బాబుమాటలు చెవుల్లో మారు మ్రోగాయి.

బేలుల చూసుకున్నాడు. చిల్లి గవ్వకూడా లేదు. పెలాఖరుకోటాలు.

జడుస్తూ నే కాగితం అందుకున్నా డు. గబగబ టైపు చేసి ఇచ్చి పాపలా పుచ్చుకున్నాడు.

కాని అనుకున్నంత అయింది ఆఫీ సీలు చూడనే చూశారు. అనుమానిం చి పిలిచి చేతిలో కాగితం పుచ్చుకుని చూశారు. అంతా అడిగి తెలుసుకు న్నాడు.

ఇది ఆఫీసు...అవసరమయితే ఇం తిదగ్గర ఆఫీసుపెట్టు ఇక్కడ వ్యాపా రం పొగిండదనానికి మనుష్యా శేదు. టైపు చేయాల్సి వస్తే టు పెట్టి అంతా పెట్టి పోయేదన్న కక్కడ ఉండగా తనకే మిటి? ఇక ఇలాంటివి జరుగుతే తూరు పుచేదేలేదు' అని ఆఫీసు చీవాట్లు పెట్టాడు. శ్రీపతి తన బుద్ధిమాంద్యా నికి తనమీదనే విస్మయపడ్డాడు.

ఆ పాయంత్రం బాబుకు మిఠాయిలు కొనుక్కొచ్చి ఇచ్చాడు. బాబు ఆనం దంతో 'మి తా యి. మా...మా...' అంటూ గెంతులేస్తుంటే శ్రీపతి కళ్ల నుండి ఆనందబాష్పాలు రాలాయి.

"అమ్మేది?" అనడిగాడు.

"జోలపెంచ్చింది"అన్నాడుబాబు.

శ్రీపతి ఆత్రంగా సుందరి నుండం దగ్గరకు వెళ్ళాడు. తీవ్రధ్వ సుందరికి జారానికోకసారి జ్వరంరావటం అల వాటైపోయింది. శ్రీపతి జార్జర్ని తీసు కుపట్టనన్నా పనుంటుందని తేలేక పోయాడు. ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుండి వస్తూ ఇంటికి తిరిగి వస్తు న్నాడు. శ్రీపతికి ఇంకాలం తన బ్రతుకుపాటలో చీకటి ముందుగా కనిపించింది. కాని ఇప్పుడా చీకటి చెదరిపోయింది.

శ్రీపతి ముఖంలో అద్భుతకాంతి కనిపించింది!

తిన్నగా, వెళ్లాడు. ఆకాశమంత ఎత్తుకెగిసి, రా రమ్మని ఆహ్వానిస్తూ, ధీరంగా గర్జిస్తున్న సముద్రతీరంగా ల్లో కలిసిపోయాడు శ్రీపతి. ఆ రాత్రి బాబుకు ఎందుకో ఇంటిదగ్గర అన్నం తినాలనిపించలేదు.



గ్రంథ స్వీకారం

ధ్రువదీప్తి (నాటకం): గంధి కర్తలు-దిరాజు వీరరాఘవస్వామి, వంగ పల్లి వెంకటేశ్వరశాస్త్రి, ప్రచురణ-సరస్వతీ బుక్ డిపో, విజయవాడ-వెల 1-4-0.

పవనిపుష్ప (గేయనాటికలు): రచయిత-పి. నారాయణరెడ్డి-ప్రకాశకులు-రాజశ్రీ సాహిత్య కళాపీఠం, జనరల్ బజారు, నీలంబ్రాడ్-వెల పది అణాలు.

ప్రహ్లాద విజయము (బుర్రకథ): రచయిత-శ్రీ శేషతీర్థస్వామి, శ్రీరామ తీర్థ సేవాశ్రమము, పిడుగురాల, గుం టూరుజిల్లా-వెల- 0-12-0.

ఆంధ్ర రాష్ట్ర భిక్షుక నిర్మూలన: (కరపత్రము) రచయిత-పి. నారాయణరెడ్డి-ప్రకాశకులు-రాజశ్రీ సాహిత్య కళాపీఠం, జనరల్ బజారు, నీలంబ్రాడ్-వెల పది అణాలు.

ప్రహ్లాద విజయము (బుర్రకథ): రచయిత-శ్రీ శేషతీర్థస్వామి, శ్రీరామ తీర్థ సేవాశ్రమము, పిడుగురాల, గుం టూరుజిల్లా-వెల- 0-12-0.

ఆంధ్ర రాష్ట్ర భిక్షుక నిర్మూలన: (కరపత్రము) రచయిత-పి. నారాయణరెడ్డి-ప్రకాశకులు-రాజశ్రీ సాహిత్య కళాపీఠం, జనరల్ బజారు, నీలంబ్రాడ్-వెల పది అణాలు.

పవనిపుష్ప (గేయనాటికలు): రచయిత-పి. నారాయణరెడ్డి-ప్రకాశకులు-రాజశ్రీ సాహిత్య కళాపీఠం, జనరల్ బజారు, నీలంబ్రాడ్-వెల పది అణాలు.

ప్రహ్లాద విజయము (బుర్రకథ): రచయిత-శ్రీ శేషతీర్థస్వామి, శ్రీరామ తీర్థ సేవాశ్రమము, పిడుగురాల, గుం టూరుజిల్లా-వెల- 0-12-0.

ఆంధ్ర రాష్ట్ర భిక్షుక నిర్మూలన: (కరపత్రము)